# లబ్ధిదారుల ఎంపిక

# పారదర్శకంగా జరిగేనా..?

- ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గ్రామకమిటీల ఏర్పాటు
- కమిటీలు చూపించిన వారికే ఇందిరమ్మ ఇండ్లు అనే ప్రచారం
- నేటి నుంచి 20 వరకు క్షేత్రస్థాయి విచారణ
- 21నుంచి 24వరకు గ్రామసభలు
- 26నుంచి అమలు

**ఆంధ్రప్రభ బ్యూరో, ఉమ్మడి వరంగల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీ నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగాజరిగేనా..అనే అనుమానాలు క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి.నియోజకవర్గానికి 3500 ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గత బిఆర్ఎస్ప్రభుత్వ తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పార్టీ కమిటీలు ఎంపిక చేసినవారికే ప్రభుత్వపథకాలుఅందుతాయనే ప్రచారం జరుగుతుంది. అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందా...అనే అనుమానాలు పెద్దఎత్తున వస్తున్నాయి. మూడు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పార్టీలకు అతీతంగానిజమైనలబ్ధిదారులకు అందే విధంగా పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే..




**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో సమీక్షలు**

బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు హనుమకొండ జిల్లాకలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్భాషా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అధ్వైత్కుమార్సింగ్, భూపాలపల్లి జిల్లాకలెక్టర్ రాహుల్శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్. దివాకర ఆధ్వర్యంలో ఆరు జిల్లాల కలెక్టరేట్ల సమావేశ మందిరాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామ సభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేశారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయనున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 16 నుండి 20వ తేది వరకు క్షేత్రస్థాయి విచారణ, 21నుంచి24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్లు ఆదేశించారు.

**నిర్దేశించిన గడువులోపే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికావాలి**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగాతీసుకున్న నాలుగు పథఖాల అమలుకు ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని కలెక్టర్లు ఆదేశించారు. గురువారం నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. సర్వే, గ్రామ సభలు నిర్వహణపై ఒక రోజు ముందుగానే టామ్.. టామ్ చేపించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

**వ్యవసాయ యోగ్యమైన భూములకే పెట్టుబడి సాయం**

వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6 వేలు చొప్పున రెండు విడతలుగా రూ. 12 వేలు అందించాలని నిర్ణయించారు. భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలను జారీచేసింది.వ్యవసాయానికి అనువుగా లేని ఇళ్లులేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, సర్వేయర్లతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించడంతో పాటు చదివి వినిపించాలని తెలిపారు.

**భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మఆత్మీయ భరోసా పథకం**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. కుటుంబానికి రూ. 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేల రూపాయలు నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి వచ్చిన జాభితా ఆధారంగా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ, ఉపాధి హామీ పథక సిబ్బంది ఉంటారని తెలిపారు. అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రదర్శించడం, చదివి వినిపించాలని ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన రేషన్కార్డులు జారీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, అర్బన్ లో 2 లక్షలతో పాటు 3.5 ఎకరాలు వెట్, 7 ఎకరాలు డ్రై ల్యాండ్ ప్రామాణికంగా ఉండాలన్నారు.

**రేషన్ కార్డుఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం**

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేషన్ కార్డు ఆధారంగా నిర్మాణానికి స్థలం ఉన్న, ఇండ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్లలో ఎటువంటి లోపాలు లేకుండా సూపర్ చెక్ ను పూరిచేయాలని ఆదేశించారు. ఏమైనా పొరపాట్లు ఉంటే గృహనిర్మాణ శాఖ పీడీకు పంపించాలని వివరించారు. గ్రామ సభలు నిర్వహించాలని గ్రామ సభలు నిర్వహణకు టీములు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

## గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి

**హసన్ పర్తి, జనవరి 15(ఆంధ్రప్రభ)**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలుపరచనున్న సంక్షేమ పథకాల అమలుకు చేపట్టనున్న గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలని హసన్ పర్తి మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటేశం అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామస్థాయి బృందాలకు క్లస్టర్ సాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్ల పై అవగాహన కల్పించారు ఈ మేరకు ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ఈ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 21 నుంచి 25 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సంబంధిత అధికారులు,సిబ్బంది పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఎంఆర్ఓ చల్లా ప్రసాద్, ఎంపిఓ కర్ణాకర్ రెడ్డి, ఎపిఓ విజయలక్ష్మి, ఏఈలు అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, ఎఓ అనురాధ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మ,బొరుసు బెట్టింగ్ ఆటతో మోసాలు

**- 7గురు చీటర్స్ అరెస్టు**

**వరంగల్ క్రైమ్, జనవరి 15 (ఆంధ్ర ప్రభ)** పేద ప్రజల అత్యాశను కల్పించి వారి డబ్బులను బహిరంగ దోపిడీ చేస్తున్న 7 గురు సభ్యుల ముఠా బాగోతాన్ని వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గుట్టురట్టు చేశారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఎల్లమ్మగడ్డ శివారులో బహిరంగంగా నాణెంతో బొమ్మ,బొరుసు ఆట పేరుతో పేదలను మోసం చేస్తున్నారు. హెడ్ అండ్ టెల్ పై ఎంత బెట్టింగ్ పెడితే వారు పెట్టిన బెట్టింగ్ కు రెట్టింపు ఇస్తామని ఆశలు కల్పిస్తూ మోసాలు చేస్తున్నారు.చిత్తు,బొత్తు ఆట పేరుతో 7 గురు సభ్యులు ముఠాగా ఏర్పడి వారే బెట్టింగ్స్ కాస్తూ తమకు రెట్టింపు డబ్బులు వచ్చాయని చెబుతూ చుట్టూ ఉన్న వారిని ఉత్సాహ పరుస్తూ ముఠా తమ చేతివాటంతో చీటింగ్ చేస్తోందన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 53 వేల 40 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే బెట్టింగ్ ఆటను ఆడుతున్న ఏడుగురు సభ్యులను అరెస్ట్ చేశారు. పాలకుర్తి మండలం దరధపల్లి గ్రామానికి చెందిన గిరిగాని అశోక్ (25), పూజారి మహేష్ (24), తిరుమలగిరికి చెందిన కాషాజు వంశీ (27), కోటిగంటి నాగరాజు (40),ఉప్పనూతుల ఆంజనేయులు (39), ఈర్ల పరుశరాములు (50),ఏరివేన్ గ్రామానికి చెందిన తుడుసు ఐలయ్య (45) అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్టు వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎలిగేటి మధుసూదన్ ప్రకటన విడుదల చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్ కుమార్ సారథ్యంలో ఆకస్మిక దాడి చేశారు.తదుపరి చర్యల కోసమై పాలకుర్తి పోలీసులకు అప్పగించారు.

## పన్ను వసూళ్లలో వేగం పెంచండి : నగర మేయర్ సుధారాణి

**కార్పొరేషన్ ,జనవరి 15 (ఆంధ్రప్రభ):**

పన్ను వసూళ్లలో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి రెవేన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో పన్ను వసూళ్ల పురోగతిపై వార్డు ఆఫీసర్లు రెవిన్యూ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షసమావేశంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లలో నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా వసూళ్లు జరిగేలా చూడాలని పెద్ద మొత్తంలో బకాయి ఉన్న సంస్థలు ఇన్స్టిట్యూషన్స్పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ ఆర్ ఓ లు షహజాది బేగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511843 | ఎరుకొండ మునీశ్వర్ | తండ్రి సాదయ్య | ఇం.నెం. 2-6, నల్లబెల్లి, వరంగల్ రూరల్, తెలంగాణ- 506349 | 03-06-2024 | 658,416.92 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942512909 | పింగుల హరినాథ్ | తండ్రి నాగభూషణం పింగలి | 25-6-72, విద్యానగర్, కాజీపేట మండలం, కాజీపేట, వరంగల్ అర్బన్, తెలంగాణ- 506003 | 05-09-2024 | 123,477.48 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్